సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పారదర్శకంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ఫిబ్రవరి22: జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి సమావేశమై, మాట్లాడారు. 27న ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా, గట్టి నిఘా పెట్టాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర ఆభరణాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని సూచించారు. ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు బీ గంగయ్య, సురేశ్, ఏసీపీ కృష్ణ, సీఐ ప్రవీణ్‌కుమార్, పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ' నీరు తాగాలి

కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు మిషన్ భగీరథ నీరు తాగాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ తాగునీటి వాటర్ ట్యాప్‌ను కలెక్టర్ ప్రారంభించి, మాట్లాడారు. కలెక్టరేట్‌లో యూవీ ప్యూరిఫైర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ బల్క్ నీటి సరఫరాకు అనుసంధానం చేశామన్నారు. కలెక్టరేట్‌లోని ప్రతి ఫ్లోర్‌లో రెండు వాటర్ ట్యాప్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తాగునీటి ట్యాప్‌లను వినియోగించుకోవాలని, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుంచి తాగునీరు కొనుక్కోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇక్కడ మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

గంజాయి పట్టివేత

జ్యోతినగర్ (రామగుండం), ఫిబ్రవరి 22:వైజాక్ నుంచి రామగుండం ప్రాంతానికి నిషేధిత గంజాయి విక్రయించేందుకు రాగా, శనివారం రామగుండం పోలీసులు 15.904 కిలోల గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం ఎస్ఐ సంధ్యారాణి తన సిబ్బందితో కలిసి శనివారం రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తి బ్యాగ్‌ను తనిఖీ చేయగా గంజాయి లభించినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకుని విచారించగా, శామీర్‌పేట మండల పరిధి అతిరాజ్‌పల్లికి చెందిన తీగుళ్ల రామకష్ణగా గుర్తించారు. వైజాక్ నుంచి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు వచ్చినట్లు తెలిపాడు. రెండు బ్యాగుల్లో లభ్యమైన గంజాయి విలువ ₹ 7.95లక్షల వరకు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. కేసులో చాక చక్యంగా వ్యవహరించిన సిబ్బంది సంపత్, నరేశ్, బాణయ్యను రామగుండం పోలీసు కమిషనర్ శ్రీనివాస్, ఏసీపీ, సీఐ అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది Sri. Manda Shravan kumar S/o. Sampath, Age:30yrs, Occ: Agriculture, R/o. H.No.8-41, Odela Vill&Mandal Peddapally District, Telangana.

BT Roofed House bearing No. 4-57, admeasuring to an extent of 168.33 Sq.Yards or 140.74 Sq.Mtrs Situated at Odela Revenue Village & Mandal, Peddapalli District, Registration District Karimanagar, Sub-District Peddapalli Having the Following tha boundaries.

లో కల ఈ హద్దులు.

తూర్పు : Way
పడమర : Road
ఉత్తరం : House of Manda Komuraiah
దక్షిణం : way and House of Manda Rajaiah

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుకున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (5) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1, వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986.
NT-09041_All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఎల్ ఆర్ ఎస్.. నో రెస్పాన్స్

- అప్పుడు ఉచితమని..ఇప్పుడు కట్టాల్సిందేనని..
- 25శాతం రాయితీపై స్పష్టత కరువు
- 7,078 దరఖాస్తులకు ఫీజు చెల్లించింది 99మందే..
- కొనసాగుతున్న ఫీల్డ్ సర్వే...
- సామాన్యులపై ₹లక్షకు పైనే ఆర్థిక భారం
- రామగుండం బల్దియాలో ఎల్ ఆర్ ఎస్ మేళా కౌంటర్ ఏర్పాటు

నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ మేళా పేరిట ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్

కోల్‌సిటీ, ఫిబ్రవరి 22: 'మేము అధికారంలోకి వస్తే.. ఎల్ఆర్ఎస్‌ను తీసేస్తాం... సామాన్య ప్రజలు కొనుగోలు చేసిన ప్లాట్లను ఫ్రీగా క్రమబద్ధీకరిస్తాం' అని మాటిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడేం చేస్తుంది... సామాన్యులపై ఎల్ఆర్ఎస్ పిడుగు వేస్తుంది. తమ ఖజానా నింపుకొనేందుకు మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నది. ప్రజల ఆశలను గల్లంతు చేస్తున్నది. అధికారంలోకి వచ్చాక ఈ పరిస్థితిలో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయడం సాధ్యం కాదు.. 2020లో దరఖాస్తు చేసుకున్న వారంతా ఫీజులు చెల్లించి లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని బుకాయించింది. అప్పటి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి 25శాతం రాయితీ ఇస్తామని ప్రకటించింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాయితీ వర్తిస్తుందా..? లేదా అన్నది కూడా స్పష్టత చేయలేకపోతుంది. 2020వరకు రామగుండంలో 7,078 దరఖాస్తులు చేసుకోగా, ఇప్పటివరకు కేవలం 99 మంది మాత్రమే పూర్తి ఫీజు చెల్లించి ఎల్ఆర్ఎస్ చేయించుకున్నారు. మిగతావారి నుంచి స్పందన రావడం లేదని భావించి రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ తెరిచింది. అయినప్పటికీ చాలా మంది నుంచి విముఖత వ్యక్తమవుతున్నది.

సామాన్యులపై పెనుభారం...

కాగా, 2020లో మీసేవా కేంద్రంలో ₹వెయ్యి చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకున్న దరఖాస్తుదారులపై ₹లక్ష నుంచి ₹2లక్షల వరకు పెనుభారం పడుతున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ఎల్ఆర్ఎస్‌ను ప్రవేశపెట్టగా, అప్పుడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. 2024 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ అనేది పూర్తిగా ఎత్తివేస్తామని ప్రచారం చేసింది. కాగా, అప్పట్లో వచ్చిన దరఖాస్తులో కొన్ని పరిష్కారం కాగా, మరికొన్ని పెండింగ్‌లో ఉండగా, కోర్టు కేసుతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఇక అప్పుడు వచ్చిన దరఖాస్తులనే ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరించి సొమ్ము చేసుకునేందుకు ఆదేశాలిచ్చింది. దీనితో అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్లాట్లను పరిశీలించే పనిలో పడ్డారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో అందుకోసం ఓ ప్రత్యేక కౌంటర్‌ను కూడా తెరిచారు. నిర్దేశిత గడువులోగా చెల్లిస్తే 25 శాతం రాయితీ వర్తిస్తుందని చెబుతున్నా.. అందులో స్పష్టత లేక గందరగోళంగా మారింది.

రామగుండంలో 7,078 దరఖాస్తులు

కాగా, ఎల్ఆర్ఎస్‌కు రామగుండం కార్పొరేషన్‌లో 2020లో 7,078 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇప్పటివరకు 2,799 దరఖాస్తులను అప్రూవల్ చేయగా, 48 దరఖాస్తులను తిరస్కరించారు. మరో 2,238 దరఖాస్తు చేసుకున్న ప్లాట్లను పరిశీలించి వివిధ కారణాల రీత్యా పునః పరిశీలించడానికి మళ్లీ దరఖాస్తులు సమర్పించాలని ఆదేశించింది. వీరందరికి కనీస అవగాహన కూడా కల్పించడం లేదు. ఇదిలా ఉంటే మరో 1,924 దరఖాస్తులను పరిశీలించి అవి నిషేధిత స్థలాలుగా నిర్ధారించింది. కేవలం 99 మంది దరఖాస్తుల ప్లాట్లనే ఇప్పటివరకు క్రమబద్ధీకరణ పూర్తి చేసింది. కాగా, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మూడు విభాగాలుగా విభజించారు. ఎల్-1 దరఖాస్తులను టీపీబీవోలు ఫీల్డ్ మీదకు వెళ్లి ప్లాట్లను పరిశీలించి బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్, ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తారు. తర్వాత ఎల్-2 దగ్గరకు వచ్చేసరికి టీపీవోలు అన్ని సక్రమంగా ఉన్నాయా? అని పరిశీలిస్తారు. ఆ తర్వాత చివరగా ఎల్-3లో స్థానిక కమిషనర్ పరిశీలించాకే పూర్తిగా ఆమోదిస్తారు. ఇక దాదాపు 2గుంటల భూమి ఉన్నవారు సుమారు ₹90వేల నుంచి ₹లక్షల దాకా చెల్లించాల్సి ఉంటుంది. ఇలా ఒక్కో సామాన్యుడిపై ₹లక్ష నుంచి ₹2లక్షల వరకు పెనుభారం పడుతుండడంతో చాలామంది ముందుకు రావడం లేదని అర్థమవుతుంది.

ఉచితంగా చేస్తామని ఎందుకు చెప్పినట్టు..

నాడు కేసీఆర్ ఎల్ఆర్ఎస్ ప్రవేశపెడితే నేను ₹వెయ్యి చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకున్న. ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి తాము గెలిస్తే ఫ్రీగా చేస్తామన్నడు. అసలు ఎల్ఆర్ఎస్ ఎందుకు దండగ అన్నడు. ఇప్పుడు గెలిచినంకత ఆ మాట పక్కనబెట్టి సామాన్యులపై భారం మోపుతున్నడు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అయితదని ఆశలు పెట్టుకున్న. మా ఆశలు గల్లంతు చేసిండు. ఇప్పుడు లచ్చన్నర తెమ్మంటే ఎక్కడికి పోయేది. కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలె. నాలాగా దరఖాస్తు చేసుకున్న మధ్య తరగతి వాళ్లకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలె. ఉచిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నరు.

- దగ్గు కిషన్‌రావు, గోదావరిఖని

ఒక్క మాట సక్కగ లేదు

సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క మాట సక్కగ లేదు. ఎన్నికల ముందు ఎల్ఆర్ఎస్ ఫ్రీగా చేస్తామని నమ్మించిండు. పాపం ప్రజలు నమ్మి క్రమబద్ధీకరణ ఉచితంగా అవుతుందని ఎదురుచూశారు. కాంగ్రెస్ నయవంచన పాలన ప్రజలకు ఇప్పుడు అర్థమైతంది. అధికారం కోసం అమలు గానీ అడ్డగోలు హామీలతో గద్దెనెక్కి.. ఏడాదిన్నర కావస్తున్నా ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. అంతా డైవర్షన్ పాలన నడుస్తున్నది. ఎల్ఆర్ఎస్ ఉచితమని హామీ ఇచ్చి మాట తప్పడం కాంగ్రెస్ మోసపూరిత విధానాలకు నిదర్శనం. ప్రజలను ఆగమాగం పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్తున్నయ్. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి.

- కోరుకంటి చందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్

సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి, ఫిబ్రవరి 22: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర నాన్‌గెజిటెడ్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్య త పాలకులపై ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లులు, పీఆర్‌సీ, సీపీఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశామని చెప్పారు. టీఎన్జీవో సంఘం ఏర్పడి 80 ఏళ్లు కావస్తున్న నేపథ్యంలో వచ్చే ఏప్రిల్ లేదా మేలో ఎల్‌బీ స్టేడియంలో భారీ సభ నిర్వహించేందుకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా నాన్ గెజిటెడ్ సంఘ అధ్యక్షుడు, జిల్లా ఉద్యో గ సం ఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడిని గజమాల సత్కరించారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శం కర్, ప్రధాన కార్యదర్శి పిస్క సత్యనారాయ ణ, కరీంనగర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, ఎక్సైజ్ సంఘం అధ్యక్షుడు రాజన్న, జిల్లా మహిళా ఉద్యోగ సం ఘం అధ్యక్షురాలు అనిత, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొమురయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేందర్‌రెడ్డి, అర్బన్ సెక్రటరీ ప్రవీణ్, సందీప్‌రావు, మధు ఉన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

మంథని, ఫిబ్రవరి 22: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సూచించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్‌పల్లి మైనార్టీ గురుకులాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుద్ధ్య నిర్వాహణ, భోజనహాల్, వంటగది, వంట సామగ్రి భద్రపర్చే ప్రదేశాలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుద్ధ్య నిర్వాహణ, విద్యా బోధనపై వివరాలు ఆరాతీశారు. మైనార్టీ బాలికల గురుకులంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఇక్కడ బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, భాగ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

పెద్దపల్లి, ఫిబ్రవరి22: జిల్లా సరఫరాల శాఖలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పీ మల్లికార్జున్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 1న పెద్దపల్లి పట్టణంలో రేషన్ షాపును (డీలర్ రాధికకు చెందిన) మల్లికార్జున్ తనిఖీ చేసి, రూ.50వేలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుంటే 6ఏ కేసు నమోదు చేస్తానని బెదిరించడంతో రేషన్‌డీలర్ రాధిక ఈ నెల 5న కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. అధికారుల విచారణ మేరకు మల్లికార్జును సస్పెండ్ చేశారు.

వైద్య విద్యార్థుల సందర్శన

కమాన్‌పూర్, ఫిబ్రవరి 22: రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందుసింగ్ ఆదేశానుసారం 150మంది విద్యార్థులు శనివారం మండల కేంద్రంలో కుటుంబ దత్తత కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదివరకు దత్తత తీసుకున్న కుటుంబాలతోపాటు మరికొన్ని కుటుంబ సభ్యులు వివరాలు సేకరించారు. ఇక్కడ డాక్టర్ శ్రీదేవి, కావ్యరాసన్, పీ రవీందర్, డాక్టర్ రవిసింగ్, డాక్టర్ సల్మా, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కమాన్‌పూర్, ఫిబ్రవరి22: వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్‌పూర్-2 ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి శనివారం పరామర్శించారు. గోకుల్‌నగర్ పరిధిలోని గోపు రాజయ్య కుటుంబానికి రూ.2వేలు, 25కిలోల బియ్యం, దుర్కి లక్ష్మీమల్లు, నరిగె పెద్ద మల్లయ్య కుటుంబాలకు 25కిలోల చొప్పున బియ్యం అందించారు. ఇక్కడ ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేశ్, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, నవీన్, వరప్రసాద్, కామ సంతోష్, తదితరులు ఉన్నారు.

ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు సర్వే

రామగిరి ఫిబ్రవరి 22: రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి మేడిపల్లి శివారులో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటులో భాగంగా ఎంజా య్‌మెంట్ సర్వేకు రెవెన్యూ అధికారులు సన్నద్ధమయ్యారు. ముందుగా అక్కడి ప్రభుత్వ భూముల్లో ఎంజాయిమెంట్ సర్వే నిర్వహించేందుకు రెవెన్యూ యంత్రాంగం అంతా సిద్ధం కాగా, ఈ పక్రియ సోమవారం నుంచి మొదలవుతుందని అధికారులు తెలిపారు. 61 సర్వే నంబర్లతో 203.31ఎకరాల భూమిని తీసుకునేందుకు నిర్ణయించారు. రైతులకు అభ్యంతరాలుంటే నోటిఫికేషన్ జారీచేసిన తేదీ నుంచి 60పని దినాల లోగా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆభ్యంతరాల గడువు ముగియక ముందే ఎంజాయిమెంట్ సర్వే చేసేందుకు అధికారులు సన్నద్ధం అవుతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రామగిరి ఖిల్లా ప్రాంతంలోని మేడిపల్లి శివారులో గల 39.38 ఎకరాల ప్రభుత్వ భూమిలో మాత్రమే సోమవారం ఎంజాయ్‌మెం ట్ సర్వే నిర్వహించామని, పట్టా భూముల్లో కాదని తహసీల్దార్ సుమన్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇటుక బట్టీల యాజమానులు

ఇటుకబట్టీలకు ఉచితంగా ఎన్టీపీసీ బూడిద

పెద్దపల్లి/ పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి22: జిల్లాలో ఇటుకబట్టీలకు ఎన్టీపీసీ యాజమాన్యం బూడిదను ఉచితంగానే అందిస్తోందని పెద్దపల్లి ప్రాంత ఇటుకబట్టీల యాజమాన్య సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సిద్ధయ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంఎస్ఎం ద్వారా 114 యూనిట్లు ఉచితంగా ఇటుకబట్టీలకు ఇచ్చేందుకు ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకరించడంతో యాష్ వాడుతున్నామని పేర్కొన్నారు. బట్టీలకు తరలించే యాష్ వాహనాల్లో లోడింగ్ కోసం ఖర్చులకు రూ.4వేలు మాత్రమే తాము చెల్లిస్తున్నామని చెప్పారు. తమకు ఉచితంగా యాష్ అందిస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యానికి, అందుకు కృషి చేసిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ సంఘం నాయకులు కొండయ్య, లక్ష్మణ్‌రావు, తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ముత్తారం, ఫిబ్రవరి 22: రామగిరి మండలం సెంటనరీకాలనీలోని లయన్స్ క్లబ్ , కరీంనగర్‌లోని రేకుర్తి కంటి దవాఖాన ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు లక్కారం గ్రామంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం వారు లక్కారం గ్రామంలో ఆవిష్కరించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం నంబర్‌ను (9849885837) సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి దాసరి ఉష పరామర్శ

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 22: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌కు చెందిన కలవేని సౌమ్య జిల్లా ప్రధాన దవాఖానలో మృతి చెందగా, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సౌమ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఇక్కడ నాయకులు బొల్లం భూమేశ్, మనోజ్, గజ్జెల అఖిల్, ఒద్ది నరేశ్, తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

అడ్రియాల గనిని సందర్శించిన డైరెక్టర్

సింగరేణి డైరెక్టర్‌ను సన్మానిస్తున్న ఏపీఏ జీఎం

రామగిరి, ఫిబ్రవరి 22: సింగరేణి సంస్థ డైరెక్టర్ పీపీ కే వెంకటేశ్వర్లు శనివారం అడ్రియాల లాంగ్‌వాల్ గనిని సందర్శించారు. నూతనంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా పదవీ బాధ్యతలను స్వీకరించిన ఆయన మొదటిసారిగా జీఎం కార్యాలయానికి రాగా.. ఏపీఏ జీఎం కే నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. వివిధ విభాగాధిపతులతో కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అధికారులతో అడ్రియాల గనికి సంబంధించి సాల్వేజింగ్ పనులు, తదితర అంశాలపై చర్చించారు. ఇక్కడ ఏరియా ఇంజినీర్ యాదయ్య, ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ, పర్సనల్ అధికారి సుదర్శనం, అధికారులు రాజేంద్రకుమార్, రఘురాం, సుధాకర్, షబీరుద్దీన్, రాజేశం, మతిన్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

యువకుడిపై హత్యాయత్నం

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 22: గోదావరిఖని హనుమాన్‌నగర్‌కు చెందిన ఖలీం అనే యువకుడిపై శనివారం రాత్రి స్థానిక తిలక్‌నగర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు మరణాయుధాలతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఖలీం గొంతుకు బలమైన గాయం కాగా, స్థానిక ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉన్నది.

వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ఓదెల, ఫిబ్రవరి 22: గూడెంలో బాలవికాస వాటర్ ప్లాంట్‌లో ప్రజల సౌకర్యార్థం దాతల ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్‌ప్లాంట్‌ను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. బండారి మల్లేశం జ్ఞాపకార్థం ఈ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటర్‌ప్లాంట్ యూనిట్‌కు లక్ష రూపాయల విరాళం అందించిన దాత బండారి ప్రమీలను మనోహర్‌రెడ్డి సత్కరించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ గంట రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు ఉష్కమల్ల చంద్రమౌళి, ఉప్పుల శ్రీనివాస్, రేగుల సంపత్, బుడిగే సమ్మయ్య, సుదర్శన్, రాజ్‌కుమార్, చింతనిప్పుల స్వామి, కుశలయ్య, బండారి రాములు ఉన్నారు.

బీఆర్ఎస్ నేత కౌశికహరి అరెస్ట్

బీఆర్ఎస్ నేత కౌశిక హరిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

గోదావరిఖని, ఫిబ్రవరి 22: రామగుండం ఎన్టీపీసీ బూడిద అక్రమ రవాణాను నిరసిస్తూ యాష్ పాండ్ పరిశీలనకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరిని శనివారం స్థానిక పోలీసులు పట్టణంలో అరెస్ట్ చేసి జైపూర్ పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జాగృతి నాయకుడు హరీశ్‌గౌడ్ మాట్లాడుతూ, ఎన్టీపీసీ ఉచితంగా ఇచ్చే బూడిదను స్థానిక ఎమ్మెల్యే వేలాది రూపాయలకు అక్రమంగా విక్రయిస్తున్నాడని పేర్కొన్నందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కౌశికహరిని అరెస్ట్ చేసిందన్నారు. ప్రజల పక్షాన మాట్లాడిన అక్రమంగా అరెస్ట్ చేస్తే భయపడేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా